


మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో స్థానిక కాపీ హౌస్ లో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆ శాఖ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని డిఆర్ఓ పద్మలత ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమాల్ బాషా సందర్శించి రక్తదాతలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పశుసంవర్ధక శాఖ అధికారులు నరసింహులు, షేక్ ఎండి షరీఫ్ చొరవతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కార్యదర్శి జి గౌరీ శంకర్, కోశాధికారి పి సూర్యారావు, సభ్యులు టి.ప్రసాద్ నాయుడు, సుబ్రహ్మణ్యం, రవి, కోఆర్డినేటర్ సత్యనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజనానికి 'రేషన్' దూరం

▸▸డిపోకు వెళ్లాలంటే 16 కిలోమీటర్లు నడవాల్సిందే ▸▸ ఎండియు వాహనాల రద్దుతో అవస్థలు

ప్రజాశక్తి- అనంతగిరి:గతంలో మాదిరిగానే ఎండియు వాహనాల ద్వారా తమ గ్రామంలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని, బూరిగ గ్రామం వద్ద ప్రత్యేక మినీ డిఆర్ డిపో ఏర్పాటు చేయాలని ఆదివాసీ గిరిజనుల డిమాండ్ చేశారు. ఎండియు వాహనాల రద్దుతో వీరంతా రానుపోను 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న రేషన్ డిపోకు వెళ్లి కొండకోనలు నడుచు కుంటూ బియ్యం తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయితీ బూరుగ. గ్రామం వద్ద గురువారం ఆదివాసి గిరిజనులు రేషన్ సరుకులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ సోమ్మెల.



వినతిపత్రాన్ని ఇస్తున్న నాయకులు, గిరిజనులు



రేషన్ బస్తాలను భుజాలపై అడవిలో మోసుకెళుతున్న గిరిజనులు

అప్పలరాజు, గ్రామస్తులు బూరిగ. పెంటయ్య, కోనపర్తి. అప్పలరాజులు మాట్లాడుతూ, రేషన్ బియ్యం కోసం రొంపిల్లి డిపోకి వెళ్లాలంటే రాను పోను 16 కిలోమీటర్లు ఎత్తైన కొండ దిగుతూ. కొండల మధ్య నడుచుకుంటూ బియ్యం తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. బూరిగ, చిన్నకోనెల, సిమ్మిడి వలస, రాయపాడు, డెంజాని వలస గ్రామాలకు 300 రేషన్ కార్డుల లబ్ధిదారులు ఉన్నామని తెలిపారు. ఉదయం 6 గంటలకి తమ గ్రామంలో బయలుదేరితే 9 గంటలకి రొంపల్లి డిఆర్ డిపోకు చేరుకుంటున్నామని, డిపో వద్ద క్యూ లైన్లు కడితే సాయంత్రం బియ్యం తీసుకుంటున్నామన్నారు.ఈ బియ్యం కావిడి కట్టుకొని ఎత్తైన కొండ ఎక్కుతూ రాత్రి 8 గంటలకి తమ గ్రామానికి చేరుకోవలసి వస్తుందన్నారు.. గతంలో ఎన్ ఆర్ పరం మెయిన్ రోడ్డు తమ గ్రామానికి సమీపంలో ఎండియు బండితో సరఫరా చేసే వారని తెలిపారు. తమ గ్రామాలకు అనుకూలంగా ఉన్న బూరిగ గ్రామం వద్ద ప్రత్యేక డిపో ఏర్పాటు చేస్తే.తమ అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని వ్యాన్ ద్వారా తీసుకువచ్చి తమ గ్రామాల్లో ఇచ్చేవారని, కూటమి ప్రభుత్వం వాహనాలను తీసివేయడంతో బియ్యం కోసం డబ్బులు ఖర్చు పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.రేషన్ వ్యాన్ల ద్వారా తమ గ్రామాలకు బియ్యం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే జీనపాడు పంచాయతీ దాయర్తి గ్రామంలో ఆదివాసి గిరిజనులు 180 రేషన్ కార్డులు కలిగి ఉన్నారు. దాయర్తి గ్రామంలోని రేషన్ డిపో ఉంది. కానీ, సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో 26 కిలోమీటర్ దూరం జీనపాడు సచివాలయం వద్ద రేషన్ బియ్యం తీసుకోవలసి వస్తుందని, అక్కడకు వెళ్లేందుకు రవాణా నిమిత్తం ఒక కుటుంబానికి 300 రూపాయలు ఖర్చు అవుతుంది. గతంలో ప్రభుత్వం బల్లగరు మెయిన్ రోడ్డు వద్ద గ్రామం వరకు వ్యాన్లో బియ్యం తీసుకువచ్చేవారు. అక్కడ నుండి గుర్రాలపై బియ్యాన్ని తీసుకొని వెళ్లే వారు. నేడు రేషన్ బండ్లు తీసివేయడంతో అనేక ఇబ్బందులు గురవుతున్నామని గిరిజనులు తెలిపారు. ప్రభుత్వం తమకు అందుబాటులోకి రేషన్ సరుకులు తెచ్చి అందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

మే నెల రేషన్ ఇవ్వాలి

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: మండలంలోని పాత సుజనకోట పంచాయతీకి చెందిన కొత్త సుజనకోట గ్రామంలోని 17 మంది రేషన్ లబ్ధిదారులకు మే నెల బియ్యం నేటికీ ఇవ్వలేదని ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ సభ్యుడు ఎస్ గాసిరం దొర ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.డిప్యూటీ తహసిల్దార్ కుర్ర దన్నుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ సభ్యుడు సోలగం గాసిరం దొర మాట్లాడుతూ, బియ్యం సరుకులు ఇవ్వాలని అనేక దపాలు కోరినప్పటికీ ఇవ్వలేదన్నారు. రేషన్ లబ్ధిదారులకు సరుకులతో పాటు బియ్యం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కోర్ర త్రినాథ్ , రేషన్ లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

13, 14 తేదీల్లో జిల్లా స్థాయి యోగా పాటల పోటీలు

-జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెల రోజుల పాటు ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 13, 14 తేదీలలో నిర్వహించనున్న యోగా పాటల పోటీలో నేరుగా పాల్గొనవచ్చని సూచించారు. ఆసక్తి గల జిల్లా ప్రజలు, విద్యార్థులు ఎవరైనా ఈ పోటీలలో పాల్గొని గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావచ్చన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది లక్ష రూపాయలు నగదు బహుమతి పొందవచ్చని కలెక్టర్ వివరించారు. తెలుగు, హిందీ, ఆంగ్ల బాషలలో యోగా సంబంధిత పాటలు పాడవచ్చని, ఈ అవకాశాన్ని జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. ఆసక్తి ఉన్న వారు అయుష్ విభాగం డాక్టర్ మౌనికను 9381148549 నంబరుకు సంప్రదించి నమోదు చేసుకోవాలని కలెకర్ సూచించారు. ఈ నెల 21న విశాఖపట్నం బీచ్ రోడ్‌లో ఐదు లక్షల మందితో నిర్వహించనున్న యోగాలో గిరిజన విద్యార్థులు 25 వేల మంది హాజరు కానున్నారని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఆదివాసీ గిరిజనలును విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



ఐటిడిఎ కార్యాలయంలో యోగాసనాలు వేస్తున్న అధికారులు

ప్రతి రోజూ యోగా చేయాలి

ప్రజాశక్తి - రంపచోడవరం : ప్రతిరోజు 40 నిమిషాల పాటు యోగా చేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటిడిఎ సమావేశ భవనంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో, వివిధ కార్యాలయాలకు చెందిన అధికారులతో యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం ఐటిడిఎ పిఒ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని ఏడు మండలాల పరిధిలో అన్ని గ్రామాల్లో ఈ నెల 21వ తేదీన ప్రభుత్వ ఆదేశాల మేరకు యోగా నిర్వహిస్తామన్నారు. ప్రతివ్యక్తి యోగ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమం లో ఏజెన్సీ డిఇఒ వై.మల్లేశ్వరరావు, ఎంపిడిఒ యస్. శ్రీనివాసరావుదొర, డిప్యూటీ ఎంపిడిఒ శివకుమార్, ఫిజికల్ డైరెక్టర్లు భవాని, పోతురాజు విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-అనంతగిరి:ఎపిడమిక్ సీజన్ దృష్టిలో పెట్టుకొని గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనుల ఆరోగ్యం పట్ల వైద్య యంత్రాంగం అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు శంకరరావు సూచించారు. విశాలాంధ్ర పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయుడు చింతా శ్రీనివాసరావు. తల్లి చింతా సత్యవతి పెద్దకర్మకు హాజరై నివాళులు అర్పించారు.గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి గిరిజన ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు నివేదికను ప్రభుత్వానికి అందజేస్తానని తెలిపారు. ఏపీ, ఒరిస్సా సరిహద్దు ప్రాంతలైన కోటియా గ్రామాల సమస్యని తీర్చడానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు. గిరిజన ప్రాంతాలలో మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు అధికంగా ఉన్నాయని, తన దృష్టికి వచ్చిందని, వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్టి కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి పాల్గొన్నారు.



అక్షరాభ్యాసం చేయిస్తున్న ఐటిడిఎ పిఒ అపూర్వభరత్

పిల్లలు చదువులో రాణించాలి

ప్రజాశక్తి - చింతూరు : స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన 'అంగన్వాడీ పిలుస్తోంది' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటిడిఎ పిఒ అపూర్వ భరత్ శుక్రవారం హాజరయ్యారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పిల్లలు చదువులో రాణించాలని ఆశీర్వదిస్తూ, వారి భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు. చింతూరు సిడిపిఒ విజయగౌరి, అంగన్‌వాడిలో అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్యపరీక్షలు, విద్యాసాధనాల పంపిణీ వంటి అంశాలను వివరించారు. కార్యక్రమం అనంతరం కేంద్రాన్ని సందర్శించి అక్కడి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కేంద్రంలో ఫ్యాన్ పని చేయడం లేదని గమనించిన ప్రాజెక్ట్ ఆఫీసర్, వెంటనే కొత్త ఫ్యాన్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, సిడిపిఒ, సూపర్‌వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ విజయేంద్రప్రసాద్

రైతులు చైతన్యవంతులు కావాలి

ప్రజాశక్తి - గంగవరం : వికసిత్‌కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం ద్వారా రైతులు చైతన్యవంతులు అవాలని సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం గంగవరం మండలం కుసుమరాయిలో శాస్త్రవేత్తలు పర్యటించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ఫ్రీ ఖరీఫ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ఆయా రాష్ట్రాల్లో లోని జిల్లాల్లో విజయవంతంగా నిర్వహించాలని నిర్దేశించామన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు భారతీయ వాణిజ్య పంటల పరిశోధన సంస్థ రాజమండ్రి వారి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా రైతులు ఉద్యానపంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పంట కాలంలో అధిక దిగుబడికి పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు వివరించారు. జీడిమామిడి, కర్రపెండలం మొదలగు పంటల్లో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు పురుగులు, తెగుళ్ల యొక్క యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. పశువుల పోషణ, చేపల పెంపకం, కోళ్ల పెంపకంలో మెలకువలు పాటించి ఆర్థికంగా ఎలా ఎదగాలో తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వీరాంజనేయులు, డాక్టర్ సుమన్ కళ్యాణ్, సిటిఆర్ఐ శాస్త్రవేత్తలు డాక్టర్ కస్తూరికృష్ణ, డాక్టర్ రవిశంకర్, వీరాంజనేయులు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ విశ్వనాథ్, సచివాలయసిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

4 మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - రంపచోడవరం : గంగవరం, అడ్డతీగల, వై. రామవరం, రాజవొమ్మంగి 33 కెవి ఫీడర్స్ నందు శుక్రవారం మైంటెనెన్సు లో భాగంగా లైన్ల మరమ్మతులు, ట్రీ ట్రిమ్మింగ్ నిర్వహిస్తున్నందున పైన తెలిపిన మండలాల్లోని పరిసర ప్రాంతాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. కావున వినియోగదారులు సహకరరించాల్సిందిగా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గాబ్రియేల్ తెలిపారు.

సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - కొయ్యూరు : సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కొయ్యూరు ఎంపిడిఒ ప్రసాదరావు సూచించారు. గురువారం ఆయన డౌనూరు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ముందుగా సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కాలువలోకి దూసుకెళ్లిన బైకు : వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - రాజవొమ్మంగి: స్థానిక పోస్టల్ కార్యాలయంలో పనిచేస్తున్న పోస్ట్ మాస్టర్ శివ గురువారం బైకు అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకుపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. శివ పోస్టల్ కార్యాలయం దగ్గరలో ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించే క్రమంలో అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకుపోవడంతో గాయాలపాలయ్యారు. స్థానికులు శివను స్థానిక పిహెచ్‌సికి తరలించగా వైద్యసిబ్బంది ప్రథమ చికిత్స నిర్వహించారు.

జ్వరాలతో మంచం పట్టిన కడరేవు

ప్రజాశక్తి-అనంతగిరి:మండలంలోని గుమ్మ పంచాయతీ పరిధి మారుమూల కొండ శిఖరు కడరేవు గ్రామంలో విష జ్వరాలతో వైద్యం అందక రోగులు మంచాన పడ్డారు. గత వారం రోజులుగా అనారోగ్యానికి గురై వైద్యం కోసం ఎదురుచూసిన ఫలితం లేక డోలీల సహాయంతో ఇటు విజయనగరం జిల్లా ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రి, అటు అనకాపల్లి జిల్లా దేవరాపల్లి ఆసుపత్రులకు కుటుంబ సభ్యులు తరలించవలసిన పరిస్థితి ఏర్పడింది. గ్రామానికి చెందిన రాపా.రూద్దియా(6) రాపా ఎర్రయ్యమ్మ (40) నందులి .దాస్ నాయుడులను దేవరాపల్లి మండలం ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం తరలించారు. పాడి సన్యాసిరావుని వైద్యం నిమిత్తం డోలి సహాయంతో దేవరాపల్లి మండలం సమిద మెయిన్ రోడ్డుకు తీసుకెళ్లారు.



జ్వరంతో బాధపడుతున్న చిన్నారి

అక్కడ నుండి ఎస్.కోట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం తరలించామని గిరిజన సంఘం మండల నాయకులు అప్పలరాజు తెలిపారు. కడలేవు, కర్రీగోడ. గ్రామాల నుండి రోగులకు లుంగపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలంటే 10 కిలోమీటర్ల దూరం ఎత్తైన కొండ కోనలు నడుమ డోలి సహాయంతో తరలించవలసి వస్తుందన్నారు. సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతోనే రోగులు, గర్భిణీ స్త్రీలకు సకాలంలో వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

క్షయ వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి- హుకుంపేట:ఉప్ప ఆరోగ్య కేంద్రం పరిధిలోని పట్టం పంచాయతీ గ్రామాలలో ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా గురువారం క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాణా ప్రతాప్ మాట్లాడుతూ, "60 సంవత్సరాల పైబడి ఉన్నవారు, షుగర్ వ్యాధిగ్రస్తులు, ధూమపానం ఉన్న వారు క్షయ వ్యాధి బారినపడే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గిన వారు తప్పక ఆరోగ్య కేంద్రంలో కఫ పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఎక్స్-రే ద్వారా టీబీ వ్యాధి నిర్ధారణ చేయవచ్చని చెప్పారు. ఈ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ కె. సదానందం, ఫీల్డ్ కోఆర్డినేటర్ ధనరాజ్, ఎంఎల్‌ఎచ్‌పి వనజ, ఏఎన్ఎం ఉమాదేవి, డీఈవో శివ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జూలై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భగత్‌రామ్

ప్రజాశక్తి - రంపచోడవరం : కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 29 చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చి వాటిని రద్దు చేయాలని చూస్తున్నారని దీనిని ఖండించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రంపచోడవరం సిఐటియు జిల్లా కమిటి సమావేశం జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 8 గంటల పనిని, 12 గంటలకు పెంచడం, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం 8 గంటల పనిని 10 గంటలకి పెంచుతూ క్యాబినెట్లో తీర్మానించడం దుర్మార్గమన్నారు. కనీస వేతనాల చట్టం, పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యుటి లాంటి హక్కులు కార్మికులు కోల్పోతారన్నారు. స్కీం వర్కర్లు, అంగన్‌వాడి, యానిమేటర్స్,ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూల్ శానిటేషన్ కార్మికులకు గౌరవ వేతనం పేరుతో వెట్టిచాకిరి చేస్తున్నారన్నారు. జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పి.వెంకట్ మాట్లాడుతూ, అంగన్‌వాడి, ఆశ, విఒఎ, మధ్యాహ్న భోజనం, వీఆర్‌ఏ లకు, కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో అంగన్‌వాడిలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. మినీ వర్కర్స్ ని, మెయిన్ వర్కర్స్‌గా మారుస్తూ జిఒ ఇవ్వాలన్నారు. సిఐటియు జిల్లా నాయకులు కిరణ్ మాట్లాడుతూ కార్మికులందరూ సంఘటితంగా పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.నిర్మల, శాంతిరాజు, పోడియం, లక్ష్మణ్, రామలక్ష్మి, రాణి,రాజేశ్వరి. హరినాథ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదం చేయండి : సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భగత్‌రామ్

అరకులోయరూరల్: దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సమ్మెను మధ్యాహ్నం భోజనం కార్మికులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె భగత్‌రామ్ కోరారు. అరకువేలి మండల కేంద్రంలోని స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం భోజనం కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన సమ్మె నోటీసు ఎంఈఓ కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేక పోవడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా భగత్‌రామ్ మాట్లాడుతూ, దేశంలో కార్మికులంతా పోరాడి సాధించిన చట్టాల్ని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్‌గా మార్చి కార్మికుల్ని బానిసలుగా చేయాలని చూస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.మధ్యాహ్నం భోజనం, స్కూల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి విద్యార్థికి మెనూ చార్జీలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దామోదర్, కన్నమ్మ పాల్గొన్నారు.



సభ్యత్వ కిట్ల పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

జనసేన సభ్యత్వ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - విఆర్‌పురం: శ్రీరామగిరి పంచాయితీ చొక్కనపల్లిలో జనసేనపార్టీ సభ్యత్వ కిట్ల పంపిణీ శుక్రవారం నిర్వహించారు. మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, మహిళా అధ్యక్షురాలు బాగుల ప్రమీల మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. సభ్యత్వం చేయిం చుకున్న కార్యకర్తలకు, వీరమహిళలకు ఐడికార్డులు ఇన్సూరెన్స్ ఐడి, పేపర్లు అందించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బాగుల అంజనరావు, యూత్‌నాయకులు పెడపెట్ల పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా సత్యవేణి

ప్రజాశక్తి - రాజవొమ్మంగి: స్థానిక గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్‌గా సత్యవేణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సుబ్రహ్మణ్యం అన్నమయ్య జిల్లా పీలేరు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ప్రిన్సిపల్ సత్యవేణి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న కృష్ణవేణి

అందుబాటులో వరి విత్తనాలు

ప్రజాశక్తి - కొయ్యూరు : మండలంలోని సంబంధిత రైతుసేవా కేంద్రాల్లో వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఉమాదేవి తెలిపారు. రైతులకు ఉపయోగపడే అన్ని రకాల విత్తనాలు వచ్చాయని మండలానికి 600 క్వింటాళ్ల విత్తనాలు రావాల్సి ఉండగా ముందుగా 300 వచ్చినట్టు తెలిపారు. త్వరలోనే విత్తనాలు పంపిణీ ప్రక్రియ చేపడుతామని ఎఒ తెలిపారు.



కూలిపోయిన కాజ్‌వే

కాజ్‌వే మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి - రాజవొమ్మంగి: మండలంలోని ఉర్లాకులపాడు నుండి జీనాలభవరం వెళ్లే రహదారి మధ్యలో కాజ్‌వే కూలిపోయిన నేపథ్యంలో తక్షణం మరమ్మతులు చేపట్టాలని మాజీ జెడ్‌పిటిసి కోసూరు బుజ్జి చిన్నాలమ్మ, ఆయా గ్రామస్తులు కోరుతున్నారు. ఆయా గ్రామాల మధ్య సుమారు ఆరేళ్ల కిందట నిర్మించిన వంతెన దారావు శిథిలావస్థకు చేరింది ఈ విషయంపై పలుమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని మాజీ జడ్పిటిసి చిన్నాలమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. కాజ్‌వే దెబ్బతినడంతో ఆయా గ్రామస్తుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని, తక్షణం కాజ్‌వే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.



విభిన్నప్రతిభావంతురాలికి వీల్ చైర్ అందచేస్తున్న కార్పొరేటర్ కందుల

ప్రతి ఒక్కరూ సేవాభావంతో మెలగాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రతిఒక్కరూ సేవాభావంతో మెలగాలని 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. గురువారం 30వ వార్డు జాలారిపేట ప్రాంతానికి చెందిన విభిన్నప్రతిభావంతురాలు ఆదమ్మకు వీల్ చైర్ అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్నారు. ఈ క్రమంలో తాను 4 దశాబ్దాల నుంచి తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. కెన్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌గా, ఒక ప్రజాప్రతినిధిగా సహాయం అడిగిన ప్రతి ఒక్కరికి కాదనకుండా, లేదనకుండా తన పరిధి మేరకు అందరికీ సహాయం చేస్తున్నట్టు తెలిపారు. సేవా కార్యక్రమాలలో రాజకీయాలకు చోటు లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవ,కందుల కష్ణ, దేవి,ఉమా,వరలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

25న డివిజన్ స్థాయి డాక్ అదాలత్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం డివిజన్ 12 వ డివిజనల్ స్థాయి డాక్‌అదాలత్ ఈ నెల 25 న మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని, విశాఖపట్నం డివిజన్ సీనియర్ పోస్టాఫీసుల సూపరింటెండెంట్ గజేంద్ర కుమార్ మేన ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం ఎవిఎన్ కాలేజ్ డౌన్, వేలంపేట ఉన్న తమ కార్యాలయంలో జరుగుతుందన్నారు. ప్రజల నుండి పోస్టల్ సేవలకు సంబంధించిన నిర్దిష్ట, వ్యక్తిగత, అలాగే వ్యక్తిగత ఫిర్యాదులను అదాలత్ వింటుందన్నారు. అలాగే విశాఖపట్నం పోస్టల్ డివిజన్‌కు సంబంధించిన పోస్టల్ సేవలకు సంబంధించిన ఫిర్యాదులను గజేంద్రకుమార్ మీనా, సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్, విశాఖపట్నం డివిజన్, విశాఖపట్నం-530001కు ఈ నెల 23వ తేదీ లేదా అంతకు ముందు చేరుకోవచ్చని, తర్వాత వచ్చే ఫిర్యాదులను స్వీకరించబం జరగదన్నారు. లేఖలు, ఎన్వలప్‌లపై 12వ డివిజనల్ స్థాయి డాక్‌అదాలత్ అని రాయాలన్నారు.

సంప్రదాయ పాలసీలపై రుణాల పంపిణీ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ కస్టమర్లకు సంప్రదాయ రుణాలు పంపిణీ చేయటం జరిగిందని, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆపరేషన్స్ ఆఫీసర్ అమిష్ బ్యాంకర్ తెలిపారు. గురువారం నగరంలోని ఐసిఐసి ప్రొడక్షన్ లైఫ్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పాలసీపై రుణం తీసుకోవటం పాలసీదారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇది వినియోగదారులకు తమ దీర్ఘకాలిక పొదుపు ప్రయోజనాలకు ఎలాంటి అంతరాయం కలిగించకుండా లిక్విడిటీని అందిస్తుందన్నారు. 2025లో కంపెనీ 42,700 మందికి పైగా కస్టమర్లకు రూ.900 కోట్లకు పైగా రుణాలు పంపిణీ చేసిందన్నారు.

సిడిపిఒల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-జి.మాడుగుల: మండలంలో సిడిపిఒగా బాలాదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె హుకుంపేటలో విధులు నిర్వహించారు. బదిలీల్లో భాగంగా జిమాడుగుల వచ్చినట్టు ఆమె తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో సమస్యలు పరిష్కరి స్తానన్నారు.



బాలాదేవి

హుకుంపేట:హుకుంపేట మండలంలోని ఐసిడిఎస్ శాఖ సిడిపిఒగా జి.సువర్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పని చేసిన బాలామణి దేవి జిమాడుగులకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



సువర్ణ

కొయ్యూరు: అంగన్‌వాడి లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు నూతన సిడిపిఒ ఎల్.దేవమణి అన్నారు. రాజవొమ్మంగి నుంచి బదిలీపై వచ్చిన ఆమె గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు, మినీఅంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు



సిడిపిఒ దేవమణి

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- రాష్ట్ర టెక్స్‌బుక్స్ డైరెక్టర్ రాఘవరెడ్డి
- సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ
- సన్న బియ్యంతో మధ్యాహ్నభోజనం
- పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభం



చింతూరు : కిట్స్ అందిస్తున్న ఐటిడిఎ పిఒ అపూర్వభరత్



రాజవొమ్మంగి : సన్నబియ్యం అందిస్తున్న ఎంపిపి తదితరులు



రంపచోడవరం: విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న అధికారులు



విఆర్‌పురం: రేఖపల్లి పాఠశాలలో కిట్స్ అందిస్తున్న జెడ్‌పిటిసి రంగారెడ్డి



ఎటపాక: నెల్లిపాక హైస్కూల్లో కిట్లు అందిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మారేడుమిల్లిలో మధ్యాహ్నభోజనం వడ్డిస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - రంపచోడవరం : విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర టెక్స్ట్‌బుక్స్ డైరెక్టర్ వై.రాఘవరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, టైలు, బెల్టులు విద్యార్థులకు పంపిణీ చేశారు. రంపచోడవరం, చింతూరు ఐటిడిఎల పరిధిలో 916 స్కూళ్లకు 52,550 మంది విద్యార్థులకు సామగ్రి పంపిణీ చేస్తామన్నారు. మధ్యాహ్నం భోజన పథకం రంపచోడవరం, చింతూరు డివిజన్లో మొత్తం 52 వేల 550 మంది విద్యార్థులకు సన్నబియ్యం మధ్యాహ్న భోజన పథకానికి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఏజెన్సీ డిఇఒ వై.మల్లేశ్వరరావు, రంపచోడవరం సర్పంచ్ మంగ బొజ్జయ్య, ఎఎస్ఒ విజయభాస్కర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.కృష్ణ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పద్మావతి, ఫిజికల్ డైరెక్టర్ భవాని, యం.చిన్నిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చింతూరు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతూరులో విద్యార్థులకు బ్యాగ్, నోట్‌బుక్స్, టెక్ట్స్‌బుక్స్, బూట్లు, సాక్స్, బెల్ట్ యూనిఫామ్, డిక్షనరీతో కూడిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రకిట్స్ శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐటిడిఎ పిఒ అపూర్వభరత్ పాల్గొన్నారు. విద్య ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జి.వెంకటేశ్వర్లు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఆకుల వరప్రసాద్ పాఠశాల హెచ్ఎం మందేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విఆర్‌పురం: మండలంలోని రేఖపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం జెడ్‌పిటిసి వాళ్ల రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్‌రావు, రేఖపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్కూల్‌చైర్మన్ వీర్ల శ్రీనివాస్ విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కల్లి స్వాతి, హెచ్ఎం గొర్స కృష్ణమోహన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం పట్ల మారేడుమిల్లి సర్పంచ్ కొండ జాకబ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎంపిపి ప్రాథమిక పాఠశాల వద్ద సన్నబియ్యం మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించారు. విద్యామిత్ర కిట్స్, మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాజకుమార్‌రెడ్డి పల్లాల తెలిపారు. పాఠశాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఎంఇఒ ముత్యాల రావు వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గురుకు శేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు మల్లా దుర్గాప్రసాద్, ఉపసర్పంచ్ బొడ్డేటి వీరబాబు, ఎంపిటిసి కొరగాని సువర్ణరాజు, మండల ఉపాధ్యక్షులు దూడ సువర్ణ కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: నెల్లిపాక జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్నం సన్నబియ్యంతో భోజన పథకం ప్రవేశపెడుతున్నమని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ సరియం రాజులు , ఎంపిడిఒ ప్రేమ్ సాగర్, జడ్పిటిసి ఉబ్బా సుస్మిత ,ఎంపిపి కాకా కామేశ్వరి , నెల్లిపాక సర్పంచ్ కోర్సా భద్రమ్మ , ఎంపిటిసి పాయందేవి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోసన్నబియ్యం ప్రభుత్వం అందిస్తుందని స్థానిక ఎంపిపి గోము వెంకటలక్ష్మి, ఎంపిడిఒ లోకుల యాదగిరేశ్వరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారిరువురూ ఎంఇఒ సత్యనారాయణదొర, పాఠశాల హెచ్ఎం ఆదిలక్ష్మి తదితరులు పాఠశాలకు సన్నబియ్యాన్ని అందించారు. అనంతరం విద్యార్థులకు విద్యామిత్ర కిట్లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల పియంసి కమిటి చైర్మన్ శ్రీను, సభ్యులు ఆలీ,భద్రం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - విశాఖకలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్‌లో చట్టవిరుద్ధంగా తొలగించిన 4,500 మంది కాంట్రాక్ట్ కార్మికుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాని ఉద్దేశించి ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ ప్రసంగిస్తూ, దేశవ్యాప్తంగా విశాఖస్టీల్ పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అశేష త్యాగాలతో నిర్మితమైన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని ప్రభుత్వంగా పరిశ్రమగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అయితే స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేసి, కేంద్ర ప్రభుత్వం లక్షలకోట్ల ప్రజాధనాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. 40 ఏళ్లుగా విశాఖస్టీల్ ప్లాంట్‌కి సొంత గనులు కేటాయించకుండా కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే నేడు నష్టాలు చవిచూస్తోందని తెలిపారు. ముడిసరుకు టన్నురూ.600 కి రావలసింది రూ.6 వేలకి నేడు కొనాల్సి వస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న భారీ పరిశ్రమ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని రక్షించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాలకై, రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. స్టీల్ ప్లాంట్ కు ఉన్న భూములను కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మథరావు, ఉపాధ్యక్షులు ఎస్.కె. రెహమాన్, కె.సత్యనారాయణ, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బూసి వెంకటరావు, కార్యదర్శులు పి.చంద్రశేఖర్, పడాల గోవిందు, నాగభూషణం, సిహెచ్.కాసుబాబు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.



జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు ఆదినారాయణ తదితరులు

'ఇంటి వద్దకే రేషన్' కొనసాగించాలి

మానవ హక్కుల వేదిక ఎపి కార్యదర్శి రాజేష్, ఎపి, తెలంగాణ రాష్ట్రాల ప్రతినిధి వి.ఎస్.కృష్ణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రజాపంపిణీ వ్యవస్థ (పిడిఎస్)లో భాగంగా ఇంటి వద్ద రేషన్ సరఫరా విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల రద్దు చేయడం పట్ల మానవ హక్కుల వేదిక (హెచ్ఆర్ఎఫ్) ఎపి కార్యదర్శి వై.రాజేష్, ఎపి, తెలంగాణ రాష్ట్రాల ప్రతినిధి వి.ఎస్.కృష్ణ ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు. ఈ చర్య వల్ల మారుమూల గ్రామాల్లో నివసించే ఆదివాసుల ఆహార భద్రతకు తీవ్రమైన విఘాతం కలుగుతుందన్నారు. 2021లో ప్రారంభమైన ఇంటివద్ద సరఫరా విధానం మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్‌ల ద్వారా రేషన్‌ను నేరుగా లబ్ధిదారుల వద్దకు చేరేవన్నారు. ఇది వృద్ధులు, వికలాంగులు రోజువారీ కూలీల ప్రయాణభారాన్ని గణనీయంగా తగ్గించింద న్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో, ముఖ్యంగా నల్లమల అరణ్యంలో నివసించే చెంచులు వంటి వెనుకబడిన ఆదివాసీలకు ఎంతో ఉపయోగపడిందన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసిన తర్వాత, ఏజెన్సీ ప్రాంతాలేకాక దానిని ఆనుకుని ఉన్న గ్రామాల నుండి కూడా తీవ్ర అసంతృప్తిని వెళ్ళబోస్తూ వార్తలు వెలుగులోకి వచ్చాయన్నారు. పలు గ్రామాల్లో ఆదివాసీలు అటవీ మార్గాల మధ్యగా 10 కిలోమీటర్ల వరకు నడవాల్సి వస్తోందని, లిబ్రిక్ ఇండియా అనే విధాన పరిశోధనా సంస్థ, పాడేరు ఐటిడిఎ పరిధిలో 790 మంది ఆదివాసీ లబ్దిదారులతో నిర్వహించిన సర్వే ప్రకారం, 83 శాతం మంది ఇంటివద్ద పంపిణీ వ్యవస్థను డిపో వ్యవస్థకంటే మెరుగైనదిగా అభిప్రాయపడ్డారన్నారు. 92 శాతం మంది ప్రయాణ భారం తగ్గిందని పేర్కొన్నారని, డిపోల వద్ద 75 శాతం మంది రేషన్ తక్కువగా ఇచ్చారని, 65 శాతం మంది అదనపు వస్తువులు కొనాలని ఒత్తిడి ఎదుర్కొన్నారని వెల్లడించారు. స్పష్టంగా, దూరప్రాంతాల్లో నివసించే ఆదివాసీ కుటుంబాలకు ఇంటివద్ద రేషన్ పంపిణీ వ్యవస్థ మెరుగైనదని, దూరాభారాల సమస్య తగ్గించిందని ఈ సర్వేలో తేలిందని తెలిపారు. ఇంటి వద్ద పంపిణీ ప్రాథమిక మార్గంగా ఉంచుతూ, డిపోలను బ్యాకప్ ఛానల్‌గా కొనసాగించే ద్వంద్వ విధానాన్ని అమలు చేయడం ఉపయోగకరమని వారు అభిప్రాయపడ్డారు. ఆదివాసీ ప్రాంతాల్లో, డిపోలు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నాయి కాబట్టి, మరింత సులభంగా బాధ్యతాయుతంగా నడిపే అవకాశం ప్రభుత్వం ఉంటుందన్నారు. మొబైల్ యూనిట్ల వల్ల ఏర్పడిన పారదర్శకత, జవాబుదారీ తనం వల్ల ఇబ్బంది పడుతున్న రేషన్‌డిపో డీలర్ల శక్తివంతమైన లాబీ ఈ వ్యవస్థ రద్దు వెనక ఉండవచ్చని తాము భావిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీ ప్రాంతాలన్నింటిలోనూ తక్షణమే ఇంటి వద్ద రేషన్ పంపిణీ వ్యవస్థను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

సిఎం విశాఖ పర్యటన రద్దు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖలో సిఎం చంద్రబాబు పర్యటన రద్దయింది. ఈ మేరకు గురువారం రాత్రి ఓ ప్రకటన విడుదలైంది. వాస్తవానికి శుక్రవారం ఉదయం విశాఖలో నిర్వహించనున్న న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ రీజనల్ వర్క్ షాప్‌లో చంద్రబాబు పాల్గొనాల్సి ఉంది. అయితే అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో విశాఖ కార్యక్రమం రద్దయింది. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం కూడా రద్దయినట్టు ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు తెలిపారు.

బడి గంట మోగింది

- సందడి వాతావరణం నడుమ తెరుచుకున్న పాఠశాలలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బడి గంట మోగింది. వేసవి సెలవుల అనంతరం గురువారం ఉదయం పాఠశాలలు తెరుచుకున్నాయి. ఆటోలు, స్కూల్ బస్సులు, ద్విచక్ర వాహనాలపై తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులు పాఠశాలలకు వెళ్తూ రోడ్లపై హడావిడిగా కనిపించారు. తొలిరోజు కావడంతో చాలా పాఠశాలల్లో విద్యార్థులు పలుచగా కనిపించారు. తరగతులకు హాజరైన వారికి విద్యా కిట్లును పలు పాఠశాలల్లో పంపిణీ చేశారు.

తాగునీటి సమస్యతో అవస్థలు

ప్రజాశక్తి -డుంబ్రిగుడ:మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి గ్రావిటీ ద్వారా తాగునీరు సరఫరా లేక పోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక గ్రామస్తుడు ఎస్ రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గ్రామంలో మూడు రోజుల నుంచి తాగునీరు సరఫరా కాలేదని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల కార్మికులు లేని సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మించడమే ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని శాశ్వత లోక్ అదాలత్ న్యాయమూర్తి, రిటైర్డ్ ప్రిన్సిపల్ జడ్జి జి.వల్లభనాయుడు అన్నారు. ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కార్మిక శాఖ, జిల్లా విద్యాశాఖ, యాక్సిస్టివ్ జస్టిస్ ఫర్ చిల్డ్రన్ అప్ హోల్డ్ సంస్థ సంయుక్తంగా గురువారం విశాఖ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలలు బాల కార్మికులుగా మారడానికి తల్లిదండ్రులు కూడా కారణమవుతున్నారని, వారి ఆర్థిక స్థితిగతులు బాగాలేక పిల్లలపై ఆధారపడుతున్నారని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సునీత మాట్లాడుతూ బాల కార్మికులను రెస్క్యూ చేయటంలో తమ సంస్థ, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ సభ్యులు అందరూ కలిసి కృషి చేస్తున్నామని, గుర్తించిన వారిని తిరిగి రిహాబ్లేట్ చేయడం కోసం బాలల సంక్షేమ సమితి, ఇతర శాఖలు, స్వచ్ఛంద సేవా సంస్థలు విశేషంగా కృషి చేస్తున్నాయని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి పుష్యరాగం మాట్లాడుతూ చదువుకోవలసిన వయసులో 18 ఏళ్ల వరకూ నిర్బంధ విద్య అవకాశం ఉందని, పిల్లలు చదువుకునే అవకాశం ఉన్నప్పటికీ పనిలోకి వెళ్ళటం విచారకరమని అన్నారు. యాక్సిస్ టు జస్టిస్ అప్ హోల్డ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ జి.డేవిడ్ రాజు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభుత్వ అధికారులు, డిసిపిఒ మమత పాల్గొన్నారు.

ఎస్ఎస్ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

- మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం చెల్లించాలి
- సిపిఎం, సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి - అనకాపల్లి : పరవాడ ఫార్మాసిటీలో సాయి శ్రేయాస్ (ఎస్-ఎస్) ఫార్మా కంపెనీలో విషవాయువులు లీకై ఇద్దరు మృతిచెందిన ఘటనపై సిపిఎం, సిఐటియు జిల్లా కమిటీలు వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాయి. ఈ విష వాయువుల లీకేజీ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.లోకనాథం, ఆర్.శంకరరావు, కోశాధికారి వివి.శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే పరిశ్రమలో గతంలో కూడా ప్రమాదం జరిగిందని, భద్రతా ప్రమాణాల వైఫల్యం వల్లే తాజాగా ఈ ప్రమాదం జరిగి ఇద్దరు మృత్యువాత పడ్డారని, ఒకరు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అపస్మారక స్థితిలో ఉన్న కార్మికునికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఫార్మా యాజమాన్యాలు లాభాలు తప్ప భద్రతా ప్రమాణాలు పాటించడం లేదన్నారు. సోషల్ ఆడిట్ జరిపి భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై ప్రభుత్వాలు, అధికారులు చర్య తీసుకోవడంలో ఘోరంగా విఫలమవుతున్నారన్నారు. గతంలో అసెన్షియా ఫార్మా ప్రమాదంలో 17 మంది చనిపోయినా నేటికీ ఆ యాజమాన్యంపై చర్యలు లేవన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తరచూ ప్రమాదాలతో కార్మికుల్లో మరింత భయాందోళన నెలకొందని, వారి ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి : వైసిపి

విశాఖ కలెక్టరేట్ : ఎస్ఎస్.ఫార్మా ప్రమాదంలో మరణించిన ఇద్దరు కార్మికుల కుటుంబాలను, అలాగే ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి, వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ డిమాండ్ చేశారు. గురువారం కెజిహెచ్ మార్చురీ వద్ద మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. కంపెనీల యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నాయా ? లేదా ? అన్నది ప్రభుత్వం గమనించాలన్నారు.

ఏడాది పాలనపై టిడిపి సంబరాలు



రంపచోడవరంలో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు



గంగవరంలో టిడిపి నాయకుల ర్యాలీ



డుంబ్రిగుడలో కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి -డుంబ్రిగుడ:- రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు టి సుబ్బారావు, ఎం సింహాద్రి ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలో గిరిజన ప్రాంతంలో తాగునీరు, రోడ్లు తోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కే దన్ని రావు, నాయకులు కే గంగాధర్, బూత్ ఇంచార్జ్ ఎం భీమరాజు, లైకోన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రంపచోడవరం : మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా రంపచోడవరం కూటమి నాయకులు గురువారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ మాజీ మండల అధ్యక్షులు కడపల బాబిరాజు మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, టిడిపి నాయకులు సూర్యనారాయణరాజు, సురేష్, సుభాష్‌చంద్రబోస్, తెలుగు యువత మండల అధ్యక్షులు వెంకట్ పాల్గొన్నారు.

గంగవరం : మండల కేంద్రంలో గురువారం టిడిపి విజయోత్సవ ర్యాలీ పాము అర్జున్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంపచోడవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గంగవరం వైజంక్షన్ వద్ద కూటమి నాయకులు కేక్ కట్ చేశారు.

కొయ్యూరు: మండల కేంద్రంలో టిడిపి శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గొల్లుసింగ్, సత్యనారాయణ, గురురామమూర్తి, సన్యాసిరావు, వై వరాలబాబు పాల్గొన్నారు.